క్లుప్తంగా

క్యారమ్స్ పోటీల్లో చిరుమామిళ్ల విద్యార్థిని సత్తా

అద్భుత ఆటతీరుతో రజతం సాధించిన హిమశ్రీ



నాదెండ్ల: చిరుమామిళ్ల నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని సత్తెనపల్లి హిమశ్రీ రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీల్లో అండర్14 విభాగంలో రజత పతకం సాధించింది. ఈ నెల 22, 23 తేదీల్లో ప్రకాశం జిల్లా పాకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. అద్భుతమైన ఆటతీరు కనబరిచిన హిమశ్రీ రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా విద్యాదాత నడికట్టు రామిరెడ్డి, హెచ్ఎం సుందరరావు, పీఈటీ నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



తెనాలిఅర్బన్: ఫిలదెల్ఫియా చర్చి ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం పాస్టర్ చిలువూరి నతానియేల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్‌లో ప్రతి రోజు చదువుకునేందుకు దేవుని వాఖ్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారీసుపేట రెండు గేట్ల మధ్యలోని చర్చి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పినపాటి స్టీవెన్‌బాబు, కూచిపూడి నీలాంబరం, ప్రసాద్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిరూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను మంత్రి నారా లోకేష్ పరిష్కరించాలని సీఐటీయూ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షకు బుధవారం మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అయినా కార్మికులు పట్టుదలతో దీక్ష నిర్వహించడం అభినందనీయమని అన్నారు. 42 కోట్ల రూపాయలు ఇవ్వాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా యాజమాన్యం స్పందించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, కార్మికుల సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ నాయకులు కె.ఆదినారాయణ, పోరాట కమిటీ కన్వీనర్ కె. స్టీవెన్, బి.అంకయ్య, ఎం.ఆశీర్వాదం, గురవయ్య, రమాదేవి, దుర్గా భవాని, తుపాకుల నాగేశ్వరరావు, ఎస్.సుబ్బారావు, ఖాసిం పాల్గొన్నారు.

శివాలయంలో భవానీల ఇరుముడులు



తాడేపల్లిరూరల్: మంగళగిరి పట్టణ పరిధిలోని శ్రీ గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భవానీ భక్తులు బుధవారం ఇరుముడులతో దుర్గమ్మ సన్నిధికి బయలుదేరారు. మంగళగిరి రూరల్ పరిధిలోని పలు గ్రామాలలో వివిధ దేవాలయాలలో భవానీ భక్తులు భక్తిశ్రద్ధలతో గురుభవానీలతో ఇరుముడులు కట్టించుకుని విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధికి బయలుదేరి వెళ్లారు.

అబాకస్ పోటీల్లో సత్తా చాటిన బాపట్ల విద్యార్థులు



బాపట్ల: అబాకస్ పోటీల్లో బాపట్ల విద్యార్థులు సత్తా చాట్టారు. ఇటీవల ఢిల్లీలోని యూనివర్సిటీలో జరిగిన ప్రపంచ స్థాయి అబాకస్ పోటీల్లో బాపట్ల, చీరాల యూసిమాస్‌కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు బుధవారం వారిని అభినందించారు. ఆయా విభాగంలో 3వ స్థానంలో నిలిచి ట్రోఫీలు సాధించడం ఎంతో విశేషమన్నారు. చిన్నారులను అభినందించి ఆశీర్వదించారు.యూసిమాస్ బాపట్ల డైరెక్టర్లు స్మైలీ, బొనిగల రాజేంద్రప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, మదిరి భూషణ్ రావు, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

బధిరుల పాఠశాలలో అన్నదానం

బాపట్ల: బధిరుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాగాల చిన్న కోటేశ్వరరావు పేర్కొన్నారు. వెదుళ్లపల్లిలోని బధిరుల పాఠశాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించి విద్యార్థులకు మంచి పిండి వంటలతో కూడిన భోజనాన్ని ఏర్పాటు చేశారు. దివ్యాంగులకు ప్రభుత్వ పరమైన సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వినీత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిపిస్తాయి

మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలిఅర్బన్: క్రీస్తు బోధనలు అందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. నందివెలుగు జాషువానగర్‌లోని ఇమ్మానియేల్ ప్రార్థన మందిరంలో బుధవారం జరిగిన క్రిస్మస్ ఆరాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవ్వన్ని తన జీవితం ద్వారా మానవాళికి అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, చెడు నుంచి మంచికి, దురాస నుంచి దతృత్వానికి యేసుక్రీస్తు బాటలు వేశారని చెప్పారు. అందరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఎ.భానుప్రసాద్, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

లోక రక్షకుడికి భక్తితో ప్రార్థనలు

తెనాలిరూరల్: లోక రక్షకుడు ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బాల ఏసును భక్తితో ప్రార్థించారు. పట్టణ మారిస్‌పేట వెలువోలువారి వీధిలోని రాక్ గాస్పెల్ చర్చిలో సంఘకాపరి బిషప్ పినపాటి జాన్‌పాల్ వాక్యోపదేశం చేశారు. క్రీస్తును ధరించుకొనుటే నిజ క్రిస్మస్ అని ప్రబోధించారు. మానవాళి రక్షణ కోసం క్రీస్తు జన్మిస్తాడని యెషయా ప్రవక్త ఆరు వందల ఏళ్లకు ముందే ప్రవచించారని గుర్తుచేశారు. క్రిస్మస్ ప్రత్యేక ఆరాధనలో భక్తులకు ప్రార్థనాశీర్వాదాలను అందించారు. పినపాటి రాజశేఖర్, ఈవూరి శ్రీనివాసరావు, కె.భాస్కరరావు, జయరాజ్, ఏసురత్నం రాక్ గాస్పెల్ చర్చి సంఘపెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో..

మండల గ్రామాల్లో క్రిస్మస్‌ను భక్తితో క్రైస్తవులు జరుపుకున్నారు. కొలకలూరు, అంగలకుదురులోని ఆర్‌సీఎం చర్చిలలో గురువులు ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. మల్లెపాడు బాప్టిస్ట్ యూత్ ఆధ్వర్యంలో చిన్నారులతో క్రీస్తు పుట్టుక నాటికను ప్రదర్శించారు. ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు.

క్రిస్మస్‌తో ప్రపంచానికి పండుగ

తెనాలిఅర్బన్: క్రీస్తు జననంతో ప్రపంచానికి పెద్ద పండుగ వచ్చిందని బోసురోడ్డులోని టౌన్‌చర్చి పాస్టర్ రెవరెండ్ దేవరపల్లి ఏసురత్నం పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రేమ మార్గం ద్వారా ఎవరి మనస్సును అయిన జయించవ్చని, ఏసుక్రీస్తు బోధించారని తెలిపారు. అందరూ శాంతి మార్గంలో పయనించాలని తెలిపారు. నరసరావుపేట డిప్యూటీ తహసీల్దార్ జి.ప్రకాష్‌బాబు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో పాస్టర్ దగ్గుమల్లి సల్మాన్‌రాజు, రెవరెండ్ ప్రకాష్ బాబు, రెవరెండ్ వై.లెనిన్‌బాబు, క్రిష్టియన్ జేఏసీ చైర్మన్ పిల్లి విద్యాసాగర్, కె.అంబేద్కర్, జి.వేమయ్య, సి.హెచ్.సునీల్‌కుమార్, అడహక్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

■ ఐతానగర్‌లోని రక్షణ సైన్యం ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున 5 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను లెఫ్టినెంట్ కల్నల్ జి.థామస్, జి.సీయోను కుమారిలు కట్ చేశారు. క్యాండిల్ సర్వీసులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మేజర్ నాగరాజు, రత్నసుందరీ, సంఘ పెద్దలు గాలి రవికుమార్, జక్రయ్య, నరసింహా, కనకరత్నం, ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

■ ఐతానగర్‌లోని క్రీస్తు కృపాలయం లూథరన్ దేవాలయంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. రెవరెండ్ బాబు సర్వోన్నతరావు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో ఎస్.సునీల్‌బాబు, బి.ప్రదీప్, ప్రకాష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

■ ఐతానగర్‌లోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ ఆరాధనలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ సైమన్, ఎం.కమలకరరావు, పి.శాస్త్రి, ఎస్.రవికాంత్, డాక్టర్ ఎం.ఆశీర్వాదం, ఇ.సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

■ ఐతానగర్‌లోని ది ఇండియన్ పెంతుకోస్తు ప్రార్థన మందిరంలో, చినరావూరులోని లూథరన్ చర్చిలో, హోరెబు చర్చిలో రెవరెండ్ పల్లె శామ్యూల్, మారీసుపేటలోని ఫిలదెల్ఫియా చర్చిలో పాస్టర్ చిలువూరి నతానియేల్, ఐతానగర్‌లోని మైకా చర్చిలో పాముల రవికుమారిలు వాక్యపరిచర్య చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌లను కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

■ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చెంచుపేటలోని ఆర్‌సీఎం చర్చిలో మంగళవారం రాత్రి ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఫాదర్ విన్సెంట్ ఆంథోని, విచారణ గురువులు ఫాదర్ స్లీవయ్యలు దివ్యబలిపూజ చేశారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

■ ప్యాడిసన్‌పేటలోని ఈరే మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మినిస్ట్రీస్ అధినేత బిషప్ కత్తెర సుధీర్‌కుమార్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు పాల్గొన్నారు.

పెదరావూరులో..

తెనాలిరూరల్: మండలంలోని పెదరావూరు గ్రామంలో బాప్టిస్ట్ చర్చి సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున నాలుగు గంటలకే కొవ్వొత్తులతో క్రిస్మస్ గీతాలను ఆలపిస్తూ వేడుకలను ప్రారంభించారు. సంఘ అధ్యక్షుడు చొప్పర సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఉదయ కాల ఆరాధనలో సంఘకాపరి పి. చిట్టిబాబు దైవ సందేశం అందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

నిరాశ్రయులకు నిత్యావసరాల పంపిణీ

నిరాశ్రయులకు సినీ దర్శకుడు నిత్యావసరాలను పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మంగళవారం అర్ధరాత్రి నుంచి శివారు ప్రాంతాల్లో గుడిసెల్లో నివసించే వావరికి నూతన వస్త్రాలు, ఆహారం నిత్యావసరాలను పంపిణీ చేశారు.

యేసయ్య ప్రార్థనాకొండ చర్చిలో...

తెనాలి: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా స్థానిక ఇస్లాంపేటలోని యేసయ్య ప్రార్థనాకొండ చర్చిలో ఘనంగా క్రిస్మస్ ఆరాధనలు నిర్వహించారు. దైవజనులు బ్రదర్ ఆనందన్న క్రిస్మస్ కేక్ కట్‌చేసి సంఘస్తులకు నూతన వస్త్రాలను బహూకరించారు.

తెనాలి పట్టణంలో క్రిస్మస్ సందడి

తెనాలిఅర్బన్: పట్టణంలో క్రిస్మస్ సందడి ఎక్కువగా కనిపించింది. క్రైస్తవులు ఎక్కువగా నివాసించే ఐతానగర్, చినరావూరు, మారీసుపేట, ముత్తైంశెట్టిపాలెం, చెంచుపేట తదితర ప్రాంతాల్లో స్థానికులు ప్రధాన రహదారులపై విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అవి ఎంతో ప్రకాశవంతంగా రాత్రి వేళలో కనిపిస్తున్నాయి. అలాగే ఐతానగర్‌లో ఉప్పుతో క్రిస్మస్ ట్రీని, చెంచుపేటలోని ఆర్‌సీఎం చర్చిలో బాలయేసు ప్రతిమను బుధవారం ఏర్పాటు చేశారు. అవి చూడ ముచ్చటగా ఉన్నాయి.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శివకుమార్



భక్తులకు ప్రార్థనాశీర్వాదాలు అందిస్తున్న బిషప్ పినపాటి జాన్‌పాల్



టౌన్‌చర్చిలో ప్రసంగిస్తున్న రెవరెండ్ యేసురత్నం



రక్షణ సైన్యం చర్చిలో క్యాడిల్ సర్వీస్‌లో పాల్గొన్న జి.థామస్, జి.సీయోనుకుమారి



ఈరే మినిస్ట్రీస్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న బిషప్ సుధీర్‌కుమార్



ఆర్‌సీఎం చర్చిలో వాక్యపరిచర్య చేస్తున్న ఫాదర్ విన్సెంట్ ఆంథోని



క్రీస్తు కృపాలయం చర్చిలో కేక్‌కట్ చేస్తున్న రెవరెండ్ బాబు సర్వోన్నతరావు



హోరెబు చర్చిలో కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ శామ్యూల్



ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



దైవజనులకు నూతన వస్త్రాల పంపిణీ



ఆర్‌సీఎం చర్చి వద్ద ఏర్పాటు చేసిన బాలయేసు ప్రతిమ



విద్యుత్ దీపాలతో వెలుగొందుతున్న ఐతానగర్‌లోని ప్రధాన రహదారులు

పూడుకుపోతున్న పాటి కాల్వ

పట్టించుకునే వారే కరువు

తెనాలిరూరల్: ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నీరు రాకపోవడంతో రైతన్నలు, పంట కాల్వ మురుగమయంగా మారడంతో దోమల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నీటిపారుదల, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయలోపానికి పాటి కాల్వ నిదర్శనంగా ఉంది. పశ్చిమ డెల్టాకు సాగు నీరందించే ప్రధాన కాల్వల్లో ఒకటైన తూర్పుకాల్వ నుంచి మండలంలోని కొత్తపాలెం వరకు వేళ్లే ఈ సాగునీటి కాల్వ ఐతానగర్ గుండా ప్రయాణిస్తుంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మురుగుమయంగా మారింది దీని గురించి అటు నీటిపారుదల శాఖ అధికారులు కానీ ఇటు పురపాలక అధికారులు కానీ ఎవరూ పట్టించుకోవట్లేదు. సుమారు 400 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. పట్టణ శివారు ప్రాంతాల్లోని పొలాలతో పాటు నేలపాడు. బుర్రిపాలెం గ్రామాల పరిధిలో ఉన్న పొలాలకు ఈ కాల్వ ద్వారా సాగునీరు అందుతుంది. పట్టణ పరిధిలో ఉందంటూ నీటిపారుదల శాఖ, సాగునీటి కాల్వ అంటూ పురపాలక సిబ్బంది దీని గురించి పట్టించుకోవడం మానేశారు. ఐతానగర్ పరిధిలో మురుగునీరంతా ఈ కాల్వలోకే వదులుతున్నారు. చెత్తచదారాన్ని కాల్వలోనే పడేస్తున్నారు. ఫలితంగా కాల్వ మురుగుమయంగా మారి దోమలకు ఆలవాలంగా తయారయింది. దీని కారణంగా ఐతానగర్‌లో దోమలు విపరీతంగా ఉన్నాయి. ఇళ్లలో ఉండలేకపోతున్నామంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వ వెంబడి ఉన్న ఇళ్ల నుంచి చెత్త, ప్లాస్టిక్ కవర్లు, పాడి ఉన్న ఇళ్ల నుంచి పెంట కుప్పలను ఈ కాల్వలో పడేస్తుండడంతో కాల్వలో నీటి పారుదలకు వీలు లేకుండా పూడుకుపోతోంది. అయినా పట్టించుకునే వారే లేకుండాపోయారు. అయితే ప్రజల్లోనూ మార్పు రావాలని అధికారులు అంటున్నారు. సాగునీటి కాల్వలో చెత్త వేయకుండా ఉండే బాధ్యత ప్రజలదేనంటున్నారు.



చెత్తచదారంతో నిండిన పాటి కాల్వ

మొక్కజొన్న దిగుబడిపై 'కత్తెర'

- దిగుబడిపై పడే అవకాశం
- మొలక దశలో ఎదగనీయని లద్దె పురుగు
- పెరుగుతున్న పెట్టుబడి

ఫిరంగిపురం: పత్తి పంట వేసిన రైతులు వాతావరణ ప్రభావం, పురుగు ఉధృతితో పంట దిగుబడి తగ్గడంతో రైతులు కోలుకునేందుకు మొక్కజొన్న పంట వేశారు. వేసనప్పటి నుంచి వాతావరణ ప్రభావంతో లద్దెపురుగు, కత్తెరపురుగు ఉధృతితో అధిక పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని ఫిరంగిపురం, రేపూడి, వేమవరం, నుదురుపాడు, 113 తాళ్లూరు, బేతపూడి, యర్రగుంట్లపాడు, కండ్రిక గ్రామాల్లో 350 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. గొర్రుతోలేందుకు, బోదెలుకు, నాటినందుకు, విత్తనాల కొనుగోలుకు, గడ్డిమందు, బలం మందు, కౌలుతో కలుపుకొని ఎకరానికి ఇప్పటి వరకు సుమారు రూ.30 వేలు వరకు ఖర్చు చేశారు.

పంటను ఆశించిన లద్దెపురుగు..

పంట మొలక దశలోనే లద్దె పురుగు ఆశించింది. దీంతో పురుగు మందులు వాడి పంట ఎదుగుతున్న సమయంలో కత్తెర పురుగు వచ్చి మొవ్వల పెరుగుదలను నిర్వీర్యం చేస్తోంది. దీంతో దాని నివారణకోసం గుళికలు వాడుతున్నారు.

వ్యవసాయ అధికారులు కనిపించరే....

పలుగ్రామాల్లో రబీలో వేసిన మొక్కజొన్న పంటకు సంబంధించి లద్దెపురుగు, కత్తెర పురుగు ఆశించినా వ్యవసాయ అధికారుల నుంచి తగిన సూచనలు, సలహాలు అందడంలేదనే వాదనలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. మందుల దుకాణాదారులు సూచించిన మందులు తెచ్చి వాడుతున్నామని చెబుతున్నారు. ఎంత వాడుతున్నా వాతావరణ ప్రభావంతో పురుగు ఉధృతి తగ్గకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. కొన్ని చోట్ల పూర్తిగా పంట దెబ్బతిన్న రైతులు పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో మరలా దున్ని విత్తనాలు వేస్తున్నారు.

తగ్గనున్న దిగుబడి..

ఎకరాకు 45 నుంచి 50 క్వింటాలు దిగుబడి వస్తుందని భావిస్తున్న సమయంలో పురుగు ఉధృతి కారణంగా 35 క్వింటాలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. దీని ద్వారా సరైన ఆదాయం రాని పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు.

వాతావరణం చల్లగా ఉంటుండంతో పంట ఎదుగుదల తగ్గి పురుగు ఉధృతి పెరుగుతుందని రైతులు అంటున్నారు. దీనిపై ఏఓ వాసంతిని వివరణ కోరంగా పంట వేసిన రైతులు జాగ్రత్తగా పంట గమనించి సరైన మందులు వేసుకోవాలని కోరారు. రెండు కిలోల బెల్లం, పది కిలోల తవుడు తీసుకొని ఒక లీటరు నువాక్రాన్ మందుతో కలిపి చిన్నచిన్న ఉండలుగా తయారు చేసుకోని పొలంలో చల్లు కోవాలని దీనిద్వారా కత్తెర పురుగు నివారణ సాధ్యమవుతుందని చెప్పారు.



మొక్కజొన్న పంట

పెట్టుబడి పెరిగింది

పది ఎకరాలు కౌలుకు తీసుకొని పంట వేశా. కత్తెర పురుగుతో ఇప్పటికే గుళికల మందులు వాడాను. వాతావరణం తేమగా ఉంటే పురుగు ఉధృతి తగ్గేలాలేదు. పెట్టుబడి పెరిగేలా ఉంది. దిగుబడి కూడా తగ్గేలా ఉంది. వ్యవసాయ శాఖ నుంచి ఎటువంటి సూచనలు అందడంలేదు.

–వెన్నా శేఖరరెడ్డి, ఫిరంగిపురం

కత్తెర పురుగుతో తిప్పలు



పత్తి పంట దెబ్బతినడంతో పీకివేసి దాని స్థానంలో మొక్కజొన్న మూడు ఎకరాల్లో వేశా. కత్తెర పురుగు ఎక్కువ కావడంతో గుళికలు వాడాను. అయినా పురుగు తగ్గని పరిస్థితి. దిగుబడులు తగ్గేలా ఉన్నాయి.

–భీమవరపు సాంబిరెడ్డి, నుదురుపాడు

ఆదర్శ స్వాతంత్య్రయోధురాలు కల్లూరి తులశమ్మ

114వ జయంతి రోజున కాంస్య విగ్రహానికి ఘననివాళి

తెనాలి: రూరల్ మండల గ్రామం పెదరావూరుకు చెందిన ప్రముఖ స్వాతంత్య్రయోధురాలు కల్లూరి తులశమ్మ 114వ జయంతిని బుధవారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద నున్న తులశమ్మ కాంస్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. గ్రామంలోని పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ అధ్యక్షుడు మారౌతు సీతారామయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట కాలంలో గాంధీజీ బ్రహ్మచర్యం, సత్యపాలన వంటి సూత్రాలకు ఆకర్షితురాలైన తులశమ్మ స్వరాజ్య పోరాటానికి అంకితమైనట్టు గుర్తుచేశారు. అప్పటికే వివాహితగా ఉన్నప్పటికీ భర్తను ఒప్పించి, ఆయనకు మళ్లీ పెళ్లి చేసి, తాను వివాహ బంధనాల నుంచి విముక్తురాలైనట్టు చెప్పారు. బంగారు నగలను పరిత్యజించినట్టు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలుజీవితం అనుభవించిన త్యాగశీలిగా చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఖద్దరు వస్త్రాలను విక్రయిస్తూ, వచ్చిన కమీషనుతోనే జీవించారనీ, గాంధీజీ మార్గం నుంచి ఇసుమంతైనా పక్కకు రాని ధీరవనితగా పేర్కొన్నారు. ఆ మహనీయురాలు పెదరావూరు గ్రామస్తురాలు కావడం గర్వకారణమన్నారు. చివరి రోజుల్లో తులశమ్మ ఆలనా పాలనా చూసిన శాఖమూరి తిమ్మా నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొన్నారు. తులశమ్మతో తమ కుటుంబానికి గల అనుబంధాన్ని తిమ్మానాయుడు వివరించారు. గ్రామ ప్రముఖులు పాలడుగు సురేంద్ర. కొడాలి పూర్ణచంద్రరావు, రాంబాబు, తులసమ్మ బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.



తులశమ్మ కాంస్య విగ్రహానికి నివాళి

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి


మంగళగిరి: నీతి నిజాయతీకి దేశానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడు మాజీ దేశ ప్రధాని వాజ్‌పేయి అని బీజేపీ యువమోర్చా నాయకుడు కొండా నవనీత్ కృష్ణారెడ్డి కొనియాడారు. బుధవారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా నగర పరిధిలోని నవులూరు ఎస్సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకుడు నరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు

తాడేపల్లిరూరల్: దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలను ఎంటీఎంసీ పరిధిలోని నవులూరు మక్కేవారి పేటలో బీజేపీ సీనియర్ నాయకులు బొక్కా నరసింహం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నవనీత్ కృష్ణా రెడ్డి, జవ్వాది అమ్మయ్య చౌదరి, తుల్లిమిల్లి శ్రీనివాసరావు, మారెళ్ల సాంబశివరావు, కాండ్రుభాను కిషోర్, టంకశాల ఈశ్వర్ నాయుడు, మొండి వీరబాబు, తుమ్మ శ్యామ్, శివ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో....

దుగ్గిరాల పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు కొంగర జోగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి గణేష్, కె.రవీంద్రరావు, టి.శ్రీధర్, చిన్నం కిషోర్, కొంగర సుధీర్ బాబు, పి.రాజారావు, శేషగిరి, ఉమామహేశ్వర శర్మ, సిద్దార్థ, అయ్యప్ప నాయక్, రామ మోహనరావు పాల్గొన్నారు.



వాజ్‌పేయి చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు